## **మేషరాశి ఫలితములు**

ఈ రాశి వారికి గురుడు మే15 నుండి 3వ స్థానమైన మిథునరాశి యందు, పిదప అక్టోబర్ 18 నుండి డిసెంబర్ 05 వరకు అతిచారంతో కర్కాటకంలో చతుర్ధ స్థానం లో రజితమూర్తిగాను, ఆపై వత్సరాంతం వరకు తృతీయ భావములో లోహమూర్తిగాను అశుభుడుగా సంచరించును మరియూ శని సంవత్సరమంతా 12వ స్థానమైన వ్యయ స్థానమందు లోహమూర్తిగా అశుభుడై సంచరించును , రాహుకేతువులు వరుసగా మే 18 నుండి సం॥ర మంతా 11-5 స్థానముల యందు తామ్రమూర్తులుగా రాహువు శుభుడుగా, కేతువు పంచమంలో అశుభుడుగా, సామాన్య ఫలితములిచ్చువారుగానూ సంచరించును.

శ్లో॥ అతిక్లేశం బందువైరం దారిద్ర్యం దేహపీడనం
ఉద్యోగభంగం కలహం తృతీయస్థానగో గురు ॥

గురువు 3వ స్థాన సంచారం వలన మరియు లోహమూర్తిగా తృతీయంలో అశుభ స్థితిని పొంది వుండటం వలన మిక్కిలి శ్రమ, బంధు విరోధము, దారిద్ర్యము, శరీరబాధ, ఉద్యోగ భంగం, గొడవలు కలుగచేయును.

శ్లో॥ మానహానిర్మనః క్లేశః కృషిర్భోజన మల్పశః
నిత్యసంవాద దారిద్ర్యం ద్వాదశస్థానగే శనౌ ॥

ఈ రాశి వారికి శని వత్సరాది నుండి వత్సరాంతం వరకు వ్యయస్థానంలో లోహమూర్తిగా, అశుభుడుగా సంచరించుటవలన మానహాని, మనస్సునందు క్లేశము, అధిక శ్రమ, భోజనసౌఖ్యముండదు, ఎల్లప్పుడు ఇంటి యందు పోరు, దారిద్ర్యము బాగా ప్రబలయుండును.

శని సంవత్సరారంభంలో పూర్వాభాద్ర నక్షత్రం లో సంచారం వలన వీరికి ఆశాజనక మైన అవకాశాలు, ఆర్థిక లాభాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అవకాశాలు కలుగుతాయి. వీరికి వత్సరారంభం నుండి ఏలినాటి శని

ప్రారంభం కలదు. క్రమశిక్షణ లోపం వలన ధన విషయాలలో ప్రతికూల పరిస్థితులు కలుగును. ఖర్చులపై నియంత్రణ చాలా అవసరం. ఆరోగ్య సమస్యలు ముఖ్యంగా  నేత్ర సంబంధ రుగ్మతలు కలుగ వచ్చు . విదేశీ ప్రయాణం లేక దూర ప్రాంతములకు ప్రయాణం చేసే అవకాశం కలదు. 12వ నెలలో గురువు తిరోగమనంలో మిథునరాశిలో ప్రవేశించునపుడు తోబుట్టువులతోనూ, అన్నదమ్ములతోనా మరియు పనిచేసే చోట సహోద్యోగుల పట్ల దురుసు ప్రవర్తన వలన సంబంధాలలో విభేదాలు వచ్చే అవకాశం కలదు. రాహువు ఏకాదశ స్థానసంచారం వలన శుభ సూచనలు, పశులాభమును, భోజనసౌఖ్యము, నూతన వస్త్రప్రాప్తి మరియు ఆకస్మిక ధన లాభములు కొంత మేరకు కలుగ వచ్చు. రాహు గ్రహ అనుగ్రహం వలన చాలా వరకు కలిగే అశుభ విషయాల తీవ్రత తగ్గగలదు.  కేతువు పంచమస్థానము నందు  అశుభసంచారం చేయటం  వలన సంతాన విరోధము, చిన్న చిన్న చికాకులు, అకాలభోజనం మొదలగు చెడు ఫలితములు కలుగును. రవి బుధ - శుక్ర - కుజులు శుభాశుభ మిశ్రమ సంచారం వలన ఈ రాశివారికి ఈ వత్సరమంతా అంత  అనుకూల సమయం  కాదు అని భావించ వచ్చు .  వృత్తి మరియు వ్యాపారాలలో మందకొండితనం వల్ల లాభాలు తక్కువ కాగలవు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగస్థులు ఉన్నతాధికారులకు అనుకూలంగా వ్యవహరించి శ్రద్ధగా కార్య నిర్వహణ చేయాలి లేకుంటే ఒకింత ఇబ్బంది పడతారు. మీ ప్రమేయం మరియు తప్పు  లేకున్నా చిన్న చిన్న ప్రమాదాలలో చిక్కుకోగలరు. విద్యార్థులు అధిక శ్రమ చేత విజయం సాధిస్తారు. ఉద్యోగంలో వున్నతి లేదా నూతన ఉద్యోగ యత్నాలు చాలా కష్టం మీద అనుకూలిస్తాయి. స్త్రీలకు కొంత అనుకూల సమయం. చర, స్థిర ఆస్తులు క్రయవిక్రయాలు వాయిదా వేయడం మంచిది. మొత్తం మీద ఈ రాశి వారికి ఈ వత్సరం అంత అనుకూలం కాదు అనే చెప్పాలి. ఈ సంవత్సరం వీరి అదృష్ట సంఖ్య 9.

నెలవారీ ఫలితములు

**ఏప్రిల్ 2025:** ఈ మాసం సంపద, ఆస్తులు, సౌకర్యాలు, మరియు విలాసవంతమైన జీవితానికి అవకాశాలు అందించగలదని సూచిస్తోంది. ఖర్చులను నిశితంగా పర్యవేక్షిస్తూ ఆదాయం పెంచే అవకాశాలను అన్వేషించండి. సౌకర్యాలు మరియు ఆస్తుల వికాసానికి శుభ సమయం. అయితే, ఋణాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండటం అవసరం. ఈ కాలంలో చేసే ఆర్థిక పెట్టుబడులు

జాగ్రత్తగా ఆలోచించి చేయటం మంచిది. స్త్రీలకు - విద్య - ఉద్యోగాలలో కొంత వెసులుబాటు ఉంటుంది.

**మే 2025:** ఈ మాసం కొద్దిగా ప్రతికూల ప్రభావాలను సూచిస్తుంది, ముఖ్యంగా ఆర్థిక, పెట్టుబడి రంగాలలో ఆర్థిక నష్టం. పెట్టుబడులకు ఈ సమయం అనుకూలం కాదు. మార్కెట్ పరిస్థితులను విశ్లేషించి పెద్ద పెట్టుబడులను నివారించండి. ఇతరులతో ఘర్షణ వాతావరణం తలెత్తే అవకాశం ఉంటుంది. సౌమ్యంగా, నిదానంగా  వ్యవహరించడమే ఉత్తమం. వ్యక్తిగత మరియు వృత్తి పరమైన రంగాలలో ముందుకు సాగేందుకు ఆత్మవిశ్వాసం అవసరం. ఉద్యోగులు ఓపికతో విధులు నిర్వహించాలి.

**జూన్ 2025:** ఈ కాలంలో మీరు ఇతరుల మధ్య మరింత గౌరవం మరియు అభిమానం పొందగలుగుతారు. మీ ప్రవర్తన, పనితీరు, మరియు సామాజిక సంబంధాలు ఇతరులపై పాజిటివ్ ప్రభావం చూపిస్తాయి. పరిస్థితులు కొంత నెమ్మదించి వూరట కలిగినట్టు అనిపిస్తుంది.  మీరు ఇతరులతో సుసంపన్నమైన సంబంధాలు ఏర్పరచుకోవడంలో విజయం సాధిస్తారు. ఈ సమయంలో, సహనశీలత మరియు ఆత్మాభిమానం ఉంచడం ముఖ్యం.

జూలై 2025: ఈ మాసంలో మీరు ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తయ్యే అవకాశం ఉంది. మీరు ధైర్యంగా, సంకల్పంతో ముందుకు సాగడం వల్ల కార్య జయాన్ని సాధిస్తారు. ఉద్యోగం లేదా వృత్తి రంగంలో మీ స్థాయి పెరిగే అవకాశాలు ఉన్నవి. మీరు కష్టపడి పనిచేయడం వలన మంచి ఫలితాలు సాధిస్తారు. ఇది ఒక ఉత్సాహవంతమైన, పాజిటివ్ సమయం. ఈ మాసంలో శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. నిరుద్యోగులకు ఆశావాహకంగా వుండే మాసము.

**2025 ఆగష్టు:** ఈ మాసంలో మీరు వ్యక్తిగత అలంకారంపై మరియు ఆరోగ్యం పై ఎక్కువ దృష్టి పెట్టవచ్చు. స్త్రీలు కొత్త ఆభరణాలు, సౌందర్య ఉత్పత్తులు కొనుగోలు చేయడం లేదా విలువైన వస్తువులను కొనుగోలు చేయడం జరుగును. గృహములో పరిస్థితులు అనుకూలంగా ఉంటాయి. ఈ మాసంలో స్త్రీలకు సంబంధించిన విషయాలు సుఖప్రదమైన విగా ఉండవచ్చు. వృత్తి లేదా వ్యాపార రంగంలో స్తబ్ధత ఉంటుంది.  ఉద్యోగంలో ఉత్తమ ప్రయోజనాలు సాధించడానికి కొన్ని అడ్డంకులు ఎదురయ్యే అవకాశం ఉంది.

**2025 సెప్టెంబర్** -  ఈ మాసంలో మీరు వృత్తి లో మంచి పురోగతి సాధిస్తారు. వ్యాపారంలో మీరు కొత్త నిర్ణయాలు తీసుకుంటారు . మాసం చివరలో మీ కష్టానికి ఫలితం వచ్చి మీరు అనుకున్న పనులలో విజయం సాధించవచ్చు. మీరు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోడానికి మంచి మాసం ఈ మాసం . ఆర్థిక రంగంలో మీరు వృద్ధి సాధిస్తారు . ఆర్థిక పరిస్థితి పటిష్టంగా మారడం, ఆదాయం పెరగడం, ఖర్చులు నియంత్రణలో ఉండటం వంటి అంశాలు ఉంటాయి.

షేర్ మార్కెట్ లో కొంత లాభాలను పొందుతారు.

**అక్టోబర్ 2025**: ఈ మాసంలో మీరు ఎక్కువ సంతోషంగా మరియు ఉల్లాసం గా ఉంటారు. వ్యక్తిగత సంబంధాలు, కుటుంబ సంబంధాలు మెరుగు పడి చాలా సంతోషాన్ని పొందుతారు. ఈ మాసంలో మీరు ఎదుర్కునే న్యాయపరమైన సమస్యలు మరియు వ్యాజ్యాలు మీకు అనుకూలంగా పరిష్కరించబడతాయి. మీరు తరచుగా న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొనే వారైతే, ఈ కాలం మీకు అనుకూలంగా ఉంటుంది. చిక్కు ముడిలా అనిపించే కొన్ని సమస్యలకు పరిష్కారం దొరుకు తుంది.

**నవంబర్ 2025:** ఈ మాసంలో మీరు జూదం, పందాలు వంటి అనావశ్యక వ్యసనాలు చేయడం నుండి తప్పుకోవడం ముఖ్యం. అవి ఆర్థికంగా నష్టాన్ని కలిగించవచ్చు. ఈ మాసంలో అష్టమ కుజ సంచార దోషం ఉండవచ్చు, ఇది మీ కార్యాలలో ఆటంకాలు రేకెత్తించవచ్చు. ఈ దోషాన్ని అధిగమించడానికి సుబ్రహ్మణ్య ఆరాధన చేయడం, కందులు దానం చేయడం మంచి ఫలితాన్ని ఇస్తుంది.

**2025 డిసెంబర్** - ఈ మాసంలో వృత్తి మరియు వ్యాపారం రంగాల్లో కొంతమంది ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన వచ్చు. అయితే, మీరు జాగరూకులై ఉండి, వాటిని అనుకూలంగా మార్చుకోగలుగుతారు. మీ వ్యక్తిత్వం, శ్రద్ధ, మరియు నైతిక విలువలు మిమ్మల్ని మరింత గుర్తింపు పొందేలా చేస్తాయి. మీరు మీ కుటుంబం మరియు సమాజంలో మంచి ఖ్యాతి ని  పొందే అవకాశం ఉంది, మీ బాధ్యతల్ని నిర్వహించేటప్పుడు మరింత సమర్థంగా ఉంటారు.

**2026 జనవరి** - ఈ మాసంలో మీరు కుటుంబం మరియు కుటుంబ సభ్యుల శ్రేయస్సు కోసం కష్టపడతారు. మీ శ్రద్ధ, నిబద్ధత, మరియు ప్రేమతో కుటుంబ సభ్యుల అవసరాలను తీర్చడంలో విజయవంతం అవుతారు. మీరు ఓర్పు మరియు సహనంతో వ్యవహరిస్తూ, సమస్యలు పరిష్కరించడానికి సరైన సమయం వచ్చేంత వరకు వేచి ఉంటారు. మీరు ఈ మాసంలో చేపట్టిన పనులను పూర్తి చేసి, అన్ని లక్ష్యాలను సాధించి సంతృప్తి పొందుతారు.

**2026 ఫిబ్రవరి -** ఈ మాసంలో మీరు మంచి యోచన మరియు ముందు చూపుతో ముందుకు సాగవచ్చు. మీ ఉద్యోగం లో  తెలివైన నిర్ణయాలు ప్రతికూల పరిస్థితులను అధిగమించడానికి సహాయపడతాయి. మీరు మీ నిర్ణయాలతో మరింత అధికారం పొందుతారు, ఇది వ్యక్తిగత, వృత్తి, మరియు సామాజిక రంగాల్లో ప్రభావాన్ని పెంచుతుంది. ఈ మాసంలో వ్యాపారస్తులకు అధిక లాభాలు కలుగుతాయి. మీ వ్యాపార నిర్ణయాలు మరియు ప్రణాళికలు మంచి ఫలితాలను ఇవ్వగలుగుతాయి.

**2026 మార్చి:** ఈ మాసంలో మీ కృషి మరియు ప్రయత్నాల ఫలితంగా మీరు మానసిక శాంతి మరియు సామాజిక విషయాలలో పురోగతి సాధిస్తారు. కుటుంబం, వృత్తి మరియు వ్యక్తిగత జీవితంలో సమతుల్యతను పాటించడం అవసరం. భూస్థిరాస్తులు లేదా గృహ వ్యాపారాలు ఈ మాసంలో మీకు మంచి లాభాలు అందించవచ్చు. మీరు స్థిరాస్తుల ద్వారా ఆర్థిక లాభం పొందగలుగుతారు. క్రయ విక్రయాలు జరపటానికి మంచి సమయం.

## పరిహారాలు -

1. గురు - శని - శుక్ర - కుజులకు వేదమంత్రం — శాంతి జపం మరియు హెూమం – తర్పణం చేయించండి.

2. శనివారాలలో శివాలయంలో చండీ ప్రదక్షిణ చేయండి, సోమవారం రుద్రాభిషేకంలో పాల్గొనండి.

3. విద్యార్థులకు దక్షిణామూర్తి స్తోత్రం 58 సార్లు పారాయణం చేయించండి.

4. శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో లేక మీ ఇంట్లో శ్రీనివాస కళ్యాణం చేయించండి లేక పాల్గొనండి.

5. సుబ్రహ్మణ్య స్వామి ఆలయం లో ప్రదక్షిణలు చేయటం మంచిది.

6 . ఆదిత్య హృదయం 9 సార్లు పారాయణం 9 అదివారాలు చేయండి లేక చేయించండి.

7. సుందరకాండము 15 సర్గ - 18 సార్లు పారాయణ చేయండి లేక చేయించండి.

-ఈ రాశివారు అన్నిబాధల నుండి ఉపశమనం పొందటానికి రోజూ ఈ మంత్రం

"ఓం క్ష్రాం సర్వోపద్రవ భంజనాయ శ్రీ సుదర్శన లక్ష్మీనృసింహ్మాయ సహస్రాక హుం ఫట్ స్వాహా" 33 సార్లు నుంచి 108 సార్లు చేసిన చాలా మంచి ఫలితములు పొందగలరు.

పంచాంగ కర్త : డా భువనగిరి మురళీ కృష్ణ శర్మ సిద్ధాంతి . నార్త్ కరోలినా . 3365176268.